

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

ఆదివారం 20, ఏప్రిల్ 2025 | పేజీలు: 04

## వాలీబాల్ క్రీడోత్సవాలను ప్రారంభించిన

# ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఝాన్సీరెడ్డి



తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 19:

తొర్రూరు పట్టణ కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ఆవరణంలో ఏర్పాటుచేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఆహ్వానిత వాలీబాల్ క్రీడోత్స వాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హను మాండ్ల ఝాన్సీ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనం తరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఆహ్వానిత వాలీబాల్ క్రీడోత్సవాలు నిర్వహించడం చాలా సంతోషకరమని, తెలంగాణ రాష్ట్ర మిగతా 2లో..





## మురుగు కాలువకు ముప్పయి మూడు

# వంకలా?

- ఇసుక లేని డస్టుతో కాంక్రీట్ మిక్సింగ్
- నాణ్యత లేని పనులతో నగుబాటు
- కలెక్టర్ విచారణ చేయించి చర్యలు తీసుకోవాలి
- అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 19:

వనపర్తి జిల్లా కేంద్రంలో చేపట్టిన సిసి రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణంలో నాణ్యత లోపించిందని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ ఆరోపించారు. శనివారం 10వ, వార్డు కండక్టర్స్ కాలనీలో చేపట్టిన మురుగు కాలువను ముప్పై మూడు వంకలు తిప్పారని ఆక్షేపించారు. ఈ సందర్భంగా కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు ఆయన నూతనంగా చేపట్టిన మురుగు కాలువ పనులను స్థానికులతో కలిసి పరిశీలించారు. స్థానిక కాంట్రాక్టర్ కాకుండా బయట నుంచి వచ్చిన కాంట్రాక్టర్ సంబంధిత టౌన్ ప్లానర్ లేకుండానే తన ఇష్టా రీతిన పనులు చేపట్టడం సరి కాదన్నారు. ఇసుక లేకుండానే డస్ట్ మిక్సర్ తో డ్రైనేజీ మిగతా 2లో..

## ధరణి లోపాలను సరిదిద్దిన భూభారతి

- స్టేషన్‌ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

2లో..







# వాలీబాల్ క్రీడోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నామని, క్రీడలనేటివి మానసిక ఉల్లాసం కోసం, పోట్టి తత్వాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని, ప్రభుత్వ ఉద్యోగలలో క్రీడలతో ఉద్యోగ అవకాశాలు కూడా పొందవచ్చని పాలకుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా మంచి క్రీడాకారులు ఉన్నారని, ప్రతి క్రీడను క్రమశిక్షణ నైపుణ్యంతో క్రీడలు ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మండల ఝాన్సీ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాన్ల తిరుపతి రెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ రావు, క్రీడా ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





# ధరణి లోపాలు సరిదిద్దిన భూభారతి

- స్టేషన్‌ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 19:

రైతుల భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం వచ్చిందని స్టేషన్‌ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధరణిలోని లోపాలను భూ భారతి ద్వారా సవరించవచ్చన్నారు. ధరణిలో పేర్లు తప్పు పడినా.. ఏ రకమైన సమస్య ఉన్నా సవరించుకునే అవకాశం లేదన్నారు. సాదాబైనామాలకు కూడా ధరణిలో పరిష్కారం లభించలేదన్నారు.భూ భారతిలో సమస్యలకు పరిష్కారం ఉంది.. అధికారులు మనసుపెట్టి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు.రైతులకు బ్రహ్మాండంగా అవగాహన ఉంది కానీ అధికారులనే ట్రైన్ చేయాలని ఎమ్మెల్యే కడియం అన్నారు. రైతులకు బెటర్ సర్వీసెస్ ఇచ్చే ప్రయత్నం చేయాలి కానీ సమస్య పరిష్కారం కాదని తిరిగి పంపించవద్దన్నారు. ఒకప్పుడు కలెక్టర్ మాట అంటే సొల్యూషన్ వచ్చేది... సీఎం కంటే పవర్ ఫుల్ ఉండేది..ఇప్పుడు ఆ వ్యవస్థ కూడా డైల్యూట్ అయిందన్నారు. భూ భారతి ద్వారా సమస్యలు తీరే అవకాశం ఉండడంతో రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు కడియం.

# మంత్రులకు తప్పిన ప్రమాదం

నాగర్‌కర్నూల్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 19:

మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపి మల్లు రవిలకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. నాగర్‌కర్నూల్ జిల్లాలో మంత్రులు, ఎంపి భూభారతి సదస్సులో పాల్గొనేందుకు వచ్చారు. ఆ సమయంలో వారు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ల్యాండింగ్ అవుతున్న సమయంలో హెలిప్యాడ్ సమీపంలో అగ్ని ప్రమాదం జరిగింది. వెంటనే అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు మంటలను అదుపు చేశారు. దీంతో ప్రమాదం తప్పింది. హెలికాప్టర్ ల్యాండ్ కోసం ఇచ్చిన సిగ్నల్ బుల్లెట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.



# ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగాలి

- కలెక్టర్లకు మంత్రి ఉత్తమ్ సూచన

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 19:

ధాన్యం కొనుగోళ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోళ్లను పర్యవేక్షించాలన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పౌరసరఫరాలశాఖ ముఖ్య అధికారులతోనూ సమీక్షించారు. ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీశారు. ఈ ఏడాది యాసంగిలో రికార్డు స్థాయిలో 127.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. వానకాలం, యాసంగి కలిపి 281 లక్షల టన్నుల దిగుబడి వచ్చే అవకాశముంది. అందుకు అనుగుణంగా కొనుగోలు కోసం అధికారులు ఏర్పాట్లు- చేసుకోవాలని ఉత్తమ్ సూచించారు. ఎక్కడా సమస్యలు రాకుండా అధికారులను అప్రమత్తం చేయాలన్నారు.

# బిజెపితో లోపాయకారి ఒప్పందం

- కెటిఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 19:

కేసుల నుంచి తప్పించుకునేందుకే భాజపాతో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. అందుకే బిజెపి, బిఆర్ఎస్ కార్యాచరణ ఒకేలా ఉంటోందన్నారు. అక్రమాలపై చర్యలు తీసుకోకూడదనే ఉద్దేశంతోనే మోదీకి కేటీఆర్ దాసోహమయ్యారని ఆరోపించారు. భారాస బలహీనత వల్లే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాలేదని, పదేళ్లపాటు మోదీ తీసుకున్న నిర్ణయాలన్నింటికీ ఆ పార్టీ మద్దతిచ్చిందని అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భారాస నాయకురాలు కవితను మద్యం స్కామ్ నుంచి కాపాడుకోవడానికి భాజపాకి ఊడిగం చేశారని దుయ్యబట్టారు. భాజపాకి కట్టు బానిసలా కేటీ-ఆర్ పని చేస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపాని గెలిపించాలని ఆయన తాపత్రయ పడుతున్నారని విమర్శించారు. ఇటవలి పరిణామాలు గమనిస్తే వారిమధ్య ఉన్న బంధం తెలుసుకోవచ్చన్నారు. ఇరు పార్టీలది ఒకటే ఎజెండా అని అన్నారు.



# మురుగు కాలువకు ముప్పై మూడు వంకలా?

(మొదటిపేజీ తరువాయి..)

పనులు చేపట్టడం వల్ల ఏమాత్రం నాణ్యత లేవని విమర్శించారు. కాలనీలో రోడ్లను కుదించి ఇష్టా రీతిన పనులు చేపట్టడం సరికాదంటూ సంబంధిత ఇంజనీర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యతలేని పనులపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కొత్త గొల్ల శంకర్, గౌని కాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శివకుమార్, పుట్టపాక బాలు, పాషా, ఉత్తరయ్య, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

# భూసమస్యలు తీర్చేందుకే భూభారతి

- ఎమ్మెల్యే రోహిత్ రావు వెల్లడి

మెదక్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 19:

భూ సమస్యలు తీర్చేందుకే ప్రభుత్వం భూభారతిని తీసుకువచ్చిందని ఎమ్మెల్యే రోహిత్ రావు అన్నారు. రామాయంపేట రైతు వేదికలో భూభారతిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఉన్న ధరణి అంతా తప్పుల తడక అన్నారు. అది కేవలం మాజీ ముఖ్యమంత్రి కుటుంబీకులకే ఉపయోగ పడ్డదన్నారు. నేడు ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చిందన్నారు. పదేళ్లలో మెదక్ నియోజక వర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. తాను ప్రజలకు కష్టాలు తీర్చేందుకు పనిచేస్తున్నారు. కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీవో రమాదేవి, తహసీల్దార్ రజిని ఉన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకువచ్చిందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. అల్లాదుర్గ మండలం చేవెళ్ల రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ నగేశ్, ఆర్డీవో రమాదేవి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడినా పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. భూమి విలువ రూ.5 లక్షల లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, అంతకంటే పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించారని తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు భూభారతి పోర్టల్ లో ఉన్న అంశాలపై అవగాహన కల్పించారు.

# మాయదారి ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో కలిపాం






## -ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

మాయదారి ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో కలిపామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. శనివారం నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో భూభారతి అవగాహన కార్యక్రమానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డాక్టర్ మల్లు రవి, స్థానిక శాసనసభ్యులు రాజేష్ రెడ్డి, ఎమ్మెల్యే మెగారెడ్డి, కశిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీ సీ కార్యదర్శి సంపత్ కుమార్, ఎమ్మెల్సీ కూచిపూడి దామోదర రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డికి ఎమ్మెల్యే మేఘారెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టంతో గ్రామాల్లో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించుకొనే వెసులుబాటు కలిగిందన్నారు.

# బురం వీరయ్యను హత్య చేసిన నిందితులపై కేసు నమోదు అరెస్టు రిమాండ్‌కు తరలింపు

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఏప్రిల్ 19**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం అచ్చంపేట హైదరాబాద్ ప్రధాన రహదారి నడింపల్లి గ్రామ శివారులో ఈ నెల 15న బూరం వీరయ్య అనే వ్యక్తిని పట్టపగలు దారుణంగా హత్య చేశారు. ఈ సంఘటనలో ముగ్గురు నిందితులు గొడ్డలి సుత్తిలతో దాడి చేసి హత్య చేశారని జిల్లా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ వెల్లడించారు. శనివారం ఆయన అచ్చంపేట పోలీస్ స్టేషన్ లో మీడియాతో మాట్లాడుతూ... హత్య సంఘటనకు సంబంధించి సుగురు మహేష్, పందిరి శివ, ఎడ్ల మహేష్ ఈ ముగ్గురు వ్యక్తులు మృతుడు వీరయ్య తన కొడుకు వెంకటేష్ తో అచ్చంపేట నుండి నడింపల్లి గ్రామానికి బైక్ పై వెళ్తుండగా మధ్యలో ముగ్గురు నిందితులు కారు, బైకుతో కాపు కాచి వారిని అడ్డగించి గొడ్డలి, సుత్తితో దాడి చేయడంతో వీరయ్య అక్కడికక్కడే మృతి చెందారన్నారు.

ఈ సంఘటన జరగడానికి ప్రధాన కారణం గత నెల 10న వీరయ్య కొడుకు పరమేష్ అనే వ్యక్తి సుగురు మహేష్ భార్యను బలవంతంగా గుంటూరు ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడ ఉంటున్న నేపథ్యంలో మహేష్ కుటుంబ సభ్యులు వారిని అక్కడ చేదించి తన భార్యను తీసుకెళ్లినందుకు కోపంతో అతనిపై దాడి చేశారన్నారు. అంతటితో ఊరుకోకుండా పరమేష్ తన భార్యకు



సంబంధించిన ఫోటోలు స్టేటస్ తో పెట్టుకోవడం వలన అందుకు ప్రతీకారంంగా అతని తండ్రి ని టార్గెట్ గా చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాస్, సీఐ రవీందర్ తన సిబ్బంది పనితీరును అడిషనల్ ఎస్పీ అభినందించారు.

**పక్కా ఆధారాలతో కోర్టులో హాజరు పరుస్తాం..**

సుగురు మహేష్ పందిరి శివ ఎడ్ల మహేష్ లపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నామని, ఆ ముగ్గురిపై కూడా గతంలో నేరచరిత్ర ఉండడం వల్ల రౌడీ షీటర్ కేసు కూడా నమోదు చేశామని, హత్య చేయడానికి ఉపయోగించిన కారు పల్సర్ బైక్ తో పాటు గొడ్డలి సుత్తిలను సీజ్ చేశామని, అన్ని పక్క ఆధారాలతో కోర్టులో సమర్పించి నిందితులకు శిక్ష పడేలా ఛార్జ్ షీట్ నమోదు చేస్తున్నామన్నారు. ప్రజలు చిన్న చిన్న విషయాలకు పంతాలకు పోకుండా ఏ సమస్య ఉన్న నేరుగా వచ్చి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని అలా ఫిర్యాదు చేసినప్పుడే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. పై హత్య సంఘటనలో అచ్చంపేట ఎస్సై మరో కానిస్టేబుల్ నిర్లక్ష్య వైఖరి ఉండడం వలన హత్య జరిగిన ఆరోపణలు వెలువెత్తుతున్నాయని అడిషనల్ ఎస్పీని ప్రశ్నించగా.. అదేమీ లేదని పోలీసులు అంతా సవ్యంగానే చూశారని దాటవేశారు. ఈ సమావేశంలో డిఎస్పి పల్లె శ్రీనివాస్ తో పాటు సీఐ రవీందర్, ఉప్పురుతల అచ్చంపేట ఎస్సై 2 వెంకట్ రెడ్డి ఇందిరమ్మలు ఉన్నారు.



# సోలిపురంలో అంతర్రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు

## -బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



ఖిల్లా గణపురం మండలం సోలిపూర్ గ్రామంలో లక్ష్మీనరసింహ యోగానంద బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శనివారం అంతర్రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బండలాగుడు పోటీలను ప్రారంభించారు. మాజీ జడ్పిటిసి తేనేటి రవీందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బండలాగుడు పోటీలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావడంతో జన సందోహం మధ్య బండలాగుడు పోటీ లు అత్యంత రసవత్తరంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో లక్ష్మీనరసింహస్వామి ఆరాధన ఉత్సవాల సందర్భంగా నిర్వహించే బండలాగుడు పోటీలు సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దాలుగా మిగులుతాయని అన్నారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ వెంకటయ్య, నాయకులు సాయి చరణ్ రెడ్డి, వెంకట్రావు, ఆగారం ప్రకాష్, తేనేటి శేఖర్ రెడ్డి, వనపర్తి మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి, సీనియర్ నాయకులు యాపర్ల రామ్ రెడ్డి, గంజాయి రమేష్, శ్యాంసుందర్, రవి నాయక్, భాస్కర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, వెంకటయ్య, సోమేష్, కృష్ణయ్య యాదవ్, క్యామ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా వర్ధం సైదులు ఎన్నిక

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఏప్రిల్ 19**

సిపిఎం పార్టీ అచ్చంపేట డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధ%శీ% పర్వతాలు గారు మరియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ మరియు ఎల్ దేశ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. బొమ్మనపల్లి గ్రామానికి చెందిన వర్ధ%శీ% సైదులు నీ అచ్చంపేట సిపిఎం మండల ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది సైదులు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో ఉపాధ్యక్షులుగా నాగర్ కర్నూల్ నూతన జిల్లాల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర కమిటీ సభ్యులుగా మరియు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు విద్యార్థి యువజన రంగంలో చురుకుగా పనిచేస్తున్నందువలన వారికి ఈ బాధ్యతను అప్పగించడం జరిగింది

ఈ సందర్భంగా వర్ధ0 సైదులు మాట్లాడుతూ..



సిపిఎం పార్టీ నాపై నమ్మకం ఉంచి మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక చేసినందుకు నాగర్ కర్నూల్ జిల్లా కమిటీకి నాయకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు అచ్చంపేట మండల ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తూ ప్రజల సమస్యల సాధన కోసం నిలబడి పేద ప్రజల తరఫున సిపిఎం పార్టీగా గళం ఎత్తుతానని అన్నారు అదేవిధంగా భవిష్యత్తులో కార్మికుల పట్ల మరియు పేద ప్రజల పట్ల సమస్యలు వస్తే సమస్యల సాధన కోసం పోరాటాలు చేయడానికి ముందడుగు వేస్తానని అన్నారు ప్రజల్లో ఉండి ప్రజల సమస్యల పై ఉద్యమాలు చేపడతానని అన్నారు నాకు ఇచ్చిన బాధ్యతలను బాధ్యతగా సక్రమంగా నిర్వహిస్తానని అన్నారు ప్రజా సమస్యల సాధన కోసం కార్మికులు ప్రజలు సిపిఎం కార్యాలయానికి రావాలని పిలుపునిచ్చారు.

# ఉపాధి హామీ బిల్లులు ఇవ్వాలి

**- ఉపాధి పని దినాలు 200 రోజులు పెంచాలి**

**- కొత్తగా ఉపాధి హామీ జాబ్ కార్డులను జారీ చేయాలి**

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఏప్రిల్ 19**

ఉప్పునుంతల మండలంలోని సదగోడు గ్రామంలో శనివారం నాడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించడం జరిగింది. ఉపాధి హామీ కూలీల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతల నాగరాజు మాట్లాడుతూ..ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు. ఉపాధి హామీ పని దినాలు 200 రోజులు పెంచాలని వారు అన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులను అందజేయాలని కోరారు. పేర్లు మార్పులు చేర్పులు చేసుకునే విధంగా వెబ్సైట్ ను ఓపెన్ గా ఉంచాలి. దినసరి వేతనం 600 రూపాయలకు పెంచాలని వారు కోరారు. వేసవికాలంలో టెంటు సౌకర్యం, మంచినీటి సౌకర్యం కల్పించాలి. గ్రామం నుండి ఉపాధి హామీ పని ప్రదేశాలు దూరంగా ఉంటున్నాయి అందుకు కూలీలకు రవాణా ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పించాలి. పనిముట్లు గడ్డపార, తట్టలు,పర లు ఉపాధి కూలీలకు అందజేయాలి. ఈ కార్యక్రమంలో హుస్సేన్, శ్రీను, గోపాల్, నరసయ్య, బాల కాశి, నిరంజన్, పార్వతమ్మ, మల్లేశ్వరి, వెంకటమ్మ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# వారసత్వ సంపదను పరిరక్షించుకోవాలి

**-సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించు కొని యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడు అన్నారు. శనివారం ఆయన నేతృత్వంలో జోగులాంబ గద్వాల జిల్లా కృష్ణానది తీర గ్రామం ప్రాగటూరు లోని ప్రాచీన కట్టడాలు, కోట,బురుజులు, ఆలయాలను పాఠశాల,విద్యార్థులు, ఉపాధ్యాయిని,



ఉపాధ్యాయులు,గ్రామస్తులు సందర్శించారు. కోట చారిత్రక నేపధ్యాన్ని, అక్కడి పాలకుల విశేషాలను కొత్త తెలంగాణ సభ్యులు పరిశోధకులు భైరోజు చంద్రశేఖర్, డా. బి.శ్యాం సుందర్ విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు తెలియపరిచారు. ప్రాగటూరు నవాబుల కాలంలో ఎంతో వైభవో పేతంగా వెలుగొందిన చారిత్రక కట్టడాలు గుప్తనిధుల వేటగాళ్ళ చేతులలో పడి శిథిలమై పోతుందని దానిని పరిరక్షించు కోవలసిన బాధ్యత అందరి పై ఉందని ప్రధానో పాధ్యాయులు శంకర్ గౌడు పిలుపు నిచ్చారు. తమ పాఠ్యాంశాలలో చదివిన చరిత్రను ప్రత్యక్షంగా చూడడం ఆనందంగా ఉందని విద్యార్థులు సంతోషం వ్యక్త పరచారు. విద్యార్థుల క్షేత్రపర్యటనకు గ్రామస్తులు స్వరాజ్యం, బాబురెడ్డి సహకరించినందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు వారికి కృతజ్ఞతలు తెలియజేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేష్, ఈశ్వర్ రెడ్డి మైనోద్దీన్ లు పాల్గొన్నారు.



# అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను పరామర్శించిన చైర్మన్ బీరం మాధవరెడ్డి

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఏప్రిల్ 19**

అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గుండె ఆపరేషన్ చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ ని శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ బీర%శీ% మాధవరెడ్డి ఆధ్వర్యంలో పాలక మండలి సభ్యులు ఏవో శ్రీవాస్ రావు కలవడం జరిగింది, శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం ఆధ్వర్యంలో అర్చకులు వీరయ్య శాస్త్రి ఆశీర్వచనం ఇచ్చి శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి ఆశీర్వాదం, డా,, వంశీకృష్ణ ఎమ్మెల్యే,డా,,అనురాధ కుటుంబానికి వుండాలని వేదపండితులు ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది ,పది రోజుల్లో శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం దర్శనం కోసం వస్తాను ,శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం అభివృద్ధి కోసం పూర్తి నిబద్ధతతో పనిచేయాలి ,రాష్ట్రం లో నే ఉమామహేశ్వర దేవస్థానాన్ని అభివృద్ధి కోసం కృషి చేస్తానని ,త్వరలో నే ఉమామహేశ్వంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం మొదలు పెడతాం అని తెలిపారు.ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆరోగ్యం పూర్తిగా మెరుగు పడి శ్రీఉమామహేశ్వర స్వామి ఆశీర్వాదం తో అచ్చంపేట ప్రజలకు అందుబాటులో ఉండాలని చైర్మన్,పాలక మండలి తరుపున ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామని అన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఏప్రిల్ 19**



అచ్చంపేట నియోజకవర్గం నడింపల్లి మరియు చందాపూర్ గ్రామంలో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మాట్లాడుతూ తెలంగాణలోని ప్రస్తుతం ఉన్న ప్రభుత్వము రైతుల యోగా క్షేమాల కోసం ఎన్నో రకాలుగా ముందుకు ఉంటూ రైతు పక్షాన పనిచేస్తుందని తెలియజేస్తూ సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడంతో పాటు రైతులకు రైతుబంధు తో పాటు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వము ప్రజా ప్రభుత్వమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రాజిరెడ్డి ఏవో కృష్ణయ్య మాజీ ఎంపీపీ రామనాథం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాత్లావత్ కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగినది.